# తెలంగాణ బోనమెత్తింది





ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్



తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలను నెమరు వేసుకుంటూ జరుపుకుంటోంది బోనాల పండుగ నాలుగుకోట్ల గుండెల నిండుగా బోనాల పర్వదినం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతిబింబం ఇది తెలంగాణ రాష్టానికే ప్రత్యేకం లష్కర్ నగరానికి వేపతోరణం భాగ్య నగర వాసులకు కొంగు బంగారం. ఇది కలిగి ఉన్నది ఘనమైన చారిత్రక నేపథ్యం. అది 1883 సంవత్సరం జంట నగరాలను ప్లేగు మహమ్మారి కబళించి చేసింది అల్లకల్లోలం. వేలాది జనాల ప్రాణాలను బలిగొంటున్న తరుణం. ఆ జగన్మాత ఆదిపరాశక్తి అవతారమైన ముగురమ్మల మూలపుటమ్మ సకల మంత్ర యంత్ర తంత్ర బేధిని తన కరాళ దంష్ట్రలతో మహిషాసురుని దునుమాడిన సింహ వాహిని దక్షపుత్రిక లోకాలను రక్షించిన జగదీశ్వరి, దుష్ట వినాశినిదాక్షాయిని ఉజ్జయినీ నగరంలో మహాకాళునితో పాటూ మహెూగ్రరూపిణియై గఢ్ కాళికా గా పిలువబడే మహాకాళి మాతను ఆ విపత్తు నుండి కాపాడని శరణుజొచ్చి వేడుకున్నరట. ప్లేగు మహమ్మారిని నాశనం చేసి జంటనగర వాసులను రక్షిస్తే, ఉజ్జయినీ నుండి మట్టి తెచ్చి ,లష్కర్ లో అమ్మకు గుడి కట్టించి, నిత్య పూజలు చేస్తూ, ఏటేటా బోనాన్ని నైవేద్యంగా నివేదిస్తామని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని మిలటరీ అధికారులు అమ్మను ప్రార్థించారంట. వారి మొర ఆలకించిన ఉజ్జయినీ మహాకాళి తథాస్తు అని ఆశీర్వదించిందట, భయంకరంగా విజృంభించి జనహననం చేస్తున్న ప్లేగు మహమ్మారి మహంకాళి కనుచూపుతో కాలి భస్వమై పోయిందట.. రెండు రోజుల్లోనే ప్లేగు వ్యాధి సమూలంగా నాశనమై పలాయనం చిత్తగించిందట. అందుకు కృతజ్ఞతగా అమ్మ మొక్కు తీర్చుకునేందుకు ఉద్యుక్తులైన ఆ మిలటరీ అధికారులు ఆ జగదీశ్వరిని వేనోళ్ల కీర్తించి, కృతజ్ఞతలు తెలిపారంట. నాటి నుండే హైద్రాబాద్ జంట నగరాల్లో బోనాల పండుగకు అంకురార్పణ జరిగిఃదట. జన బాహుళ్యంలో ప్రతి ఊరూరా, వాడవాడలా శక్తి స్వరూపిణులుగా కొలువ బడుతున్న గ్రామదేవతలైన ఎల్లమ్మ తల్లిని, పోచమ్మ తల్లిని, మార్కమ్మ తల్లిని, రేణుక తల్లిని, చెరువు కట్టలపై ఉండే కట్టమైసమ్మ ఇత్యాది దేవతలకు జనం నీరాజనం పలుకుతూ ఏటేటా బోనాలు సమర్పించడం ఆ నాటి నుండే ఆనవాయితీగా వస్తున్నదంటారు. అదేయేట సికింద్రాబాద్ మిలటరీ అధికారులు, ఉజ్జయినీ(పాత అవంతికగా నగరి)కి వెళ్లి ఆ శక్తిస్వరూపిణి గఢ్ కాళీ మాతను తనివితీరా దర్శించి, కాలాన్ని శాసించే ఆ మహాకాళుని సేవించి, అక్కడినుండి పవిత్రమైన మట్టిని తెచ్చి లష్కర్ లో మహంకాళి ఆలయాన్ని నిర్మించి తమ మొక్కును తీర్చుకొన్నారన్నది చారిత్రక లిఖితం. అందుకే ఆషాఢమాసంలో ముందుగా లష్కర్ లో కొలువుతీరిన ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాలతో బోనాల జాతరకు తెరలేచింది.. ఆషాఢమాసంలో తొలి ఆదివారం గోల్కొండలోని జగదంబికా తల్లికి తొలి బోనం ఎత్తడంతో జంటనగరాల్లో బోనాల పండుగ సీజన్ మొదలవుతుంది. కాకతీయుల కాలం నుండే గోలుకొండలో బోనాల పండుగ జరిపే వారని, అమ్మవారికి బోనం సమర్పించేవారని, రాణి రుద్రమదేవి మనుమడైన ప్రతాపరుద్రుడు గోలుకొండ జగదంబిక మాతకు బోనం సమర్పించాడని, ముస్లిం పాలకులైన అసఫ్జాహీ వంశీయులు మరియు కుతుబ్ షాహీ శంశీయులైన రాజులు సైతం గోలుకొండకోట దర్బారు సమీపంలో బోనాల జాతరకు అనుమతించే వారిని చెపుతుంటారు. బల్కంపేట ఎల్లమ్మ లష్కర్ లోని ఉజ్జయినీ మహంకాళి చిలకలగూడలోని పోచమ్మ తల్లి పాతబస్తీ లాల్ దర్వాజాలోని మాతేశ్వరి జూబ్లీహిల్స్ లోని ఎల్లమ్మ తల్లి ఇలా జంటనగారాలలోనే వందలాదిగా వెలసిన శక్తి స్వరూపిణీలైన జగన్మాతృకులకు, తెలంగాణ పదిజిల్లాల్లో వెలసిన వేలాది శక్తిస్వరూపిణులను , భక్తి శ్రద్ధలతో జనం పూజించి బోనాల పండుగను ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, విందువినోదాలతో ముందు బాటిళ్ల సందళ్లతో బిందాస్ గా జరుపుకుంటుంటారు ఈ జంటనగర వాసులు. అంతేకాకుండా, యావత్ తెలంగాణ ప్రాంత వాసులు ఈబోనాల పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతోజరుపుకుంటారు. బోనాల పండుగలో పోతరాజుది ఓ ప్రత్యేక ఆకర్షణ. ధోవతీతో గోచి పెట్టుకొని, నుదుటిమీద పెద్ద కుంకుమ బొట్టు, ఒంటినిండా పసుపును పూసుకొని, దవడల నడుమ నిమ్మకాయలు పెట్టుకొని, చేతిలో కొరడాను ఝుళిపించే పోతరాజును ఎల్లమ్మ తల్లి తమ్ముడని అంటుంటారు. పెళ్లైన ఆడబిడ్డలను వారి వారి తలిదండ్రులు, అన్నదమ్ములు బోనాల పండుగకు సాదరంగా ఆహ్వానిస్తారు. సాక్షాత్తు అమ్మవారే తమ బిడ్డలను ఆవహించి ఇంటికి వస్తుందని తలచి గౌరవంగా ఆదరిస్తారు. ఈ బోనాల పండుగ ముచ్చటగా మూడు వారాల పాటు, ఆధ్యాత్మిక వెలుగులతో శోభాయమానంగా, కన్నుల పండుగగా జరుపుకుంటారు. కానీ ఈ పండుగ సందర్భంగా ఎన్ని వేల మేకల గొంతులు తెగి పడుతాయో, ఎన్ని వేల కోళ్లు నరజిహ్వా చాపల్యానికి బలియైపోతవో లెక్కే లేదు. ఈ ఆషాఢమాసంలో ఆదివారాల్లో మద్యం ఏరులై పారుతుందంటే అది అతిశయోక్తి కాదు. లిరంగం" రంగం అనే తంతులో భవిష్యవాణి వినిపిస్తారు. బోనాల పండుగలో అందరూ ఆత్రంగా ఎదురు చూసే భవిష్య వాణిని, ఓ స్త్రీ మూర్తి రూపంలో అమ్మవారే పలుకిస్తుందని విశ్వసిస్తారు. ప్రశస్తమైన లష్కర్, లాల్ దర్వాజా లాంటి పెద్ద దేవాలయాల్లోనే రంగం నిర్వహిస్తుంటారు. రంగం చెప్పే స్త్రీ మూర్తిని అమ్మ ఆవహించి, ఆ జగజ్జననే భవిష్యత్తులో జరుగబోయే పరిణామాలను, విపత్తులను, నివారణలను రంగం చెప్పే స్త్రీ మూర్తి చేత పలికిస్తుందని జనం నమ్మకం. రంగం చెప్పే స్త్రీలు అమ్మవారి శక్తుల్ని తమలోఆవహింపచేసుకునేందుకు నాలుగైదు నెలలపాటు కఠోర నియమ నిష్టలతో అమ్మవారిని కొలిస్తేనే రంగం చెప్పడానికి అర్హత పొందుతారని, ప్రముఖ శక్తి ఉపాసకుడు, లష్కర్ మహంకాళి దేవాలయ ధర్మకర్త, శ్రీ వేణుమాధవ్ శర్మగారు చెపుతుంటారు అంతిమంగా బోనం అనే (సంస్కృత)పదానికి అసలు అర్థం తెలంగాణ వ ా ం డ ి లి క ి ం లో బువ్వ%ొ%గ్రాంధీకంలో భోజనం. అంటే అమ్మకు పెట్టె విందు భోజనం అన్నమాట. కొత్త మట్టి కుండకు పసుపురాసి, బెల్లంతో వండిన పరమాన్నం ఆ కుండలో వేసుకొని,మూతపెట్టి, వేప కొమ్మలను కుండ మెడకు కట్టి, మూతలో వెలిగే దీపం కుదురుగా పెట్టి, నుదుటిపై కుంకుమ పెట్టుకొని, ముఖానికి దట్టంగా పసుపు రాసుకొని, చక్కని నూతన/పట్టు వస్త్రాలు ధరించి, మెడలో నగలను ధరించి, నెత్తిమీద అమ్మవారి బోనం కుండను ఎత్తుకొని, వెలిగే దీపంతో, ఎంతో జాగ్రత్తగా బోనం మోసుకొని గుడికి వెళ్లి అమ్మవారికి బోనాన్ని నివేదిస్తూ ఉంటారు మహిళలు. బోనమెత్తిన ఆడవాళ్లను ఆ ఆది పరాశక్తి ప్రతిరూపంగా భావించి, అమ్మవారు ఆవహించడంతో, ఆమెలో పెరిగే వ్యగ్రతలను నివారించేందుకు, బోనమెత్తిన స్త్రీల పాదాలపై నీల్లు పోసితో కడిగి చల్లబరుస్తారు. ఇదీ బోనాల పండుగ విపుల చరిత్ర. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్1,2,3,4 పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ బోనాల జాతర యొక్క సాంస్కృతిక, చారిత్రక నేపథ్యం తెలిసుండాలనే ఉద్దేశంతో, ఇలా జనహితంకై విపులీకరించి రాయడం జరిగింది మీకూ మీ కుటుంబ సభ్యులందరికీ ఆ ఉజ్జయినీ మహంకాళి శుభాశిస్సులు కలగాలని, మీరంతా సుఖ, సంతోష, సౌభాగ్య, ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో, ధర్మ బద్ధులై, వెలగాలని ఆ జగన్మాతను మనసారా వేడుకుంటూ.. జై మహాకాళి అని నినదిస్తూ బోనాల పండుగ శుభాకాంక్షలతో మీ శ్రేయోభిలాషి తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ న్యాయమూర్తి తరిగొప్పుల మహేందర్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ న్యాయమూర్తి తరిగొప్పుల మహేందర్

## తెలంగాణ రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి చిన్న చూపు తగదు

- కేంద్ర బడ్జెట్ లో రాష్టానికి తీవ్ర అన్యాయం
- పీఎం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు


ప్రజా స్వేచ్ఛ చేర్యాల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయన్ని నిరసిస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో చేర్యాల పాత బస్టాండ్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మంచాల చిరంజీవులు మాట్లాడుతూ.. తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు.




గతంలో ఉన్న నలుగురు ఎంపీలకు రెట్టింపు ఎనిమిది మంది ఎంపీలు అయినప్పటికి రాష్ట్రానికి నిధులు లేకుండా అందరు కలిసి మోసం చేశారని, ఇది తెలంగాణ రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం నిలువడానికి బీహార్ ఏపీ లకు తాయిలాలు ఇచ్చారన్నారు. తమ కూటమి నిలిచేందుకే సంతృప్తి వాద రాజకీయాలు అనుసరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేకపోవడం బాధాకరమన్నారు. గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు. తెలంగాణ పుట్టుకను ఇష్టపడని ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలంగాణపై వివక్ష కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, కొమురవెల్లి ఆలయ మాజీ ఛైర్మెన్లు అడెపు చంద్రయ్య, ముస్త్యాల కిష్టయ్య,కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతిపట్ల దిగ్బంది వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

ప్రజా స్వేచ్ఛ చేర్యాల



చేర్యాల 3వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మంగోలు చంటి మాతృమూర్తి మంగోలు పుష్ప గారి మృతిపట్ల దిగ్బంది వ్యక్తం చేసిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు ఫోన్ లో చంటిని పరామర్శించి ఓదార్చచారు.ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజా స్వేచ్ఛ హాలియా జూలై 28
నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలో నాగార్జున ఉన్నత పాఠశాలకు సంబంధించిన 2006 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కు సంబంధించిన ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు హాజరై ఆత్మీయంగా పలకరించుకున్నారు పాఠశాలలో చదువుకున్నప్పటి వాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడిపారు. తమ విద్యార్థులు అందరూ ఉన్నతమైన స్థానాలకు చేరుకున్నారని ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమ నేత వెదిరే చల్మా రెడ్డి ప్రథమ వర్ధంతి




ప్రజా స్వేచ్ఛ ఇబ్రహీంపట్నం జూలై 28
తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా TJAC చైర్మన్ వెదిరే చలమారెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం భరత్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం హాజరై చెలమరెడ్డి చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.చల్మా రెడ్డి జీవితం స్ఫూర్తి దాయకం అన్నారు. జీవితాన్ని తెలంగాణకు త్యాగం చేశారని కొనియాడారు . తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చల్మా రెడ్డి పాత్ర మరవలేం అన్నారు. ఈకార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి CPI ML గోవర్ధన్ , తెలంగాణ ఉద్యమకారులు బర్ల జగదీష్ యాదవ్, కొత్త కురుమ శివకుమార్ , ధార సత్యం,
కావలి నరసింహ పల్లె వినయ్ , TNGO నాయకులు విఠల్ సార్, యాచారం మాజి ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమం కారుల వేదిక సభ్యులు MD గౌస్, ప్రొద్దుటూరి. రవిందర్ గుప్త, తాటిపర్తి మాజీ సర్పంచ్ రమేష్ మంచాల TJAC చైర్మన్ జంగయ్య, నిరంజన్, కలకొండ అంజయ్య, మూజుఫ్ , చలమరెడ్డి కుటుంబ సభ్యులు వివిధ పార్టీల అధినేతలు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



ప్రజా స్వేచ్ఛ వనపర్తి జులై 28
వనపర్తి జిల్లా కేంద్రంలోని 12వ వార్డు రాజనగరం గ్రామం లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి లు హాజరయ్యి ప్రధానమంత్రి మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర మోడీ చేనేత వస్త్రాలు ప్రతి ఒక్కరూ ధరించాలని, మన దేశంలో 75 శాతం పెద్ద పులులు ఉన్నాయని వాటిని సంరక్షించాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని సంరక్షించాలని సూచించినట్లు బచ్చురము తెలిపారు. ఈ కార్యక్రమంలో 28 వ వార్డు కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్,పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, నవీన్ చారి మరియు 12 వార్డు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బీసీ జండా ఎగురవేయాలి !

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్ బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కుమ్మరి హక్కుల పరిరక్షణ పోరాట సమితి అధ్యక్షుడు శ్రీ తరిగొప్పుల మహేందర్ మాజీ న్యాయమూర్తి గారు మాట్లాడుతూ 10 కులాలకు సంబంధించిన పదిమంది ఒకటై మనిషికి ఐదు రూపాయలు వేసుకుంటే బీసీ జెండా ప్రతి గ్రామంలో ఎగరవేయవచ్చు ! బీసీ కులాల వారిలో ఐక్యత వస్తుంది. విద్యావంతులై ఉండి కూడా మనము ఈ విధంగా వెనుకబడిపోయి ఉండడము బాగాలేదు. ఉద్యమం చేసే వాళ్ళు చేస్తున్నారు. మీరు కడుపులో చల్ల కదలకుండా కూర్చుంటే ఎలా ? కదలిక రావాలి ! బిసి కులాల వారందరమూ ఒకటే అని నిరూపించుకోవాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలి దాని కొరకు ఆగస్టు 15 నాడు జాతీయ జెండా తో పాటు బీసీ జెండా కూడా ఎగరవేయాలని బీసీ కులాల






ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర నాయకులు కోడూరు చంద్రయ్య గారు కోరినారు. జాతీయ జెండా మరియు బీసీ జెండా ఎగరవేసేటప్పుడు జెండా వద్ద అంబేద్కర్ గారి ఫోటో మరియు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే గార్ల ఫోటోలు పెట్టాలి బీసీ కులాల వారిలో ఐక్యత తీసుకురావాలని ! ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం

# దేశంలోని 80 కోట్ల మంది బిసి జనాభాకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 3000 కోట్లు కేటాయించింది !

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల బీసీ జనాభా కు 9200 కోట్లు కేటాయించింది ! ఈ వ్యత్యాసాన్ని గమనించండి అని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ న్యాయమూర్తి, కుమ్మరి కుల సంక్షేమ పోరాట పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు తరిగొప్పుల మహేందర్ గారు మాట్లాడుతూ 80 ఏళ్ల నుండి కేంద్రంలో పరిపాలన చేస్తున్న పార్టీల ప్రభుత్వాలు బిసి కులాల వారిని ఎలా ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అణగద్రొక్కుతున్నారో కళ్ళముందు స్పష్టంగా కనిపిస్తున్నది. జనంలో విద్యావంతుల సంఖ్య పెరిగింది ! ఆలోచన విధానం పెరిగింది. ఐక్యత లేదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఎంత ధమన నీతితో బీసీ కులాల వారిని అణగదురుకుతున్నదో గమనించవలసిన అవసరం బీసీ



కులాల నాయకులకు ఉన్నది. అని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు కోడూరి చంద్రయ్య గారు అన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో బీసీ కులాల నుండి సుమారు 100 మంది పార్లమెంటు సభ్యులు గెలిచి పార్లమెంటులో కూర్చుంటున్నారు. కానీ, బీసీ కులాల వారి గురించి వారు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కేవలం వాళ్ళ పదవులు వాళ్లు కాపాడుకోవడానికి పార్టీల ఆదేశాల మేరకు నడుచుకుంటూ, బిసి కులాలను విస్మరిస్తూ రాజకీయం చెల్లాయించుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. వీళ్లకు ఎన్నడూ పట్టుదల పెరుగుతుంది చైతన్యవంతులు అవుతారు అర్థం కాకుండా ఉన్నది అని మహేందర్ గారు అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కేవీ నరసింహులు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మంచిర్యాల జిల్లా బీసీ కేయూపీఎస్ కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు మూల భాస్కర్ గౌడ్ గారు యువ నాయకులు ఐలవేణి రవి గారు, తదితరులు పాల్గొన్నారు.

# మన భారతదేశంలో వేల సంవత్సరాలుగా శూద్రుల పేరిట వర్ణ వ్యవస్థలో హక్కులు స్వేచ్ఛ వ్యక్తిగత ఆస్తి నిరాకరించబబడ్డాయి.

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్
తర్వాత బ్రిటిష్ పాలనలో అన్ని రకాలుగా శూద్రులే అణచివేతకు గురయ్యారు. ఈ శూద్రులలో ఎ సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా వివక్ష గురై వెనుకబడిన కులాలను భారత రాజ్యాంగం బ్యాక్వర్డ్ క్లాసెస్ గా వెనుకబడిన తరగతులుగా బీసీలుగా వర్గీకరించి గుర్తించింది. ఈ బీసీలు స్వాతంత్రం రాకముందు కొంతమేర తమిళనాడు ,మైసూర్ ప్రాంతాలు కొంత మేర రిజర్వేషన్లు అనుభవించారు. ఇక రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి జాతీయస్థాయిలో ఉద్యోగాలలో రిజర్వేషన్లు పొందడానికి నాలుగు దశాబ్దాలు దాటింది. రెండవ బీసీ కమిషన్ మండల్ కమిషన్ ల నివేదిక బీసీ ల జనాభా యాభై శాతం పేర్కొంటూ,రిజర్వేషన్ల పరిమితి 50 శాతం ఉన్న ద్రుష్ట్యా రిజర్వేషన్లు 27 శాతం సిఫారసు చేసింది.. అనంతరం ఈ 27 శాతం రిజర్వేషన్లుకేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో అమలు చేయడానికి నాలుగు దశాబ్దాలు పట్టింది. విద్యలో అమలు చేయడానికి ఐదు దశాబ్దాలు పట్టింది. చట్టసభల్లో రిజర్వేషన్లు లేని లేవు ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 సంవత్సరాల తర్వాత విద్య,ఉద్యోగ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు అమలయ్యాయి బీసీ ల సమగ్ర సాధికారత ,బీసీల అభివృద్ధి కోసం చేపట్టవలసిన సంక్షేమ పథకాలు,అమలు చేయాల్సిన రిజర్వేషన్లు అంశంపై కులగణన లెక్క లు ఉండాలని, పలు సందర్భాల్లో కోర్టులు కొర్రీలు పెడుతున్నాయి. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలు కులగణన చేస్తానని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అటకెక్కించాయి ప్రస్తుతం కేంద్ర ంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గతంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తేసింది. ఇదే బీజేపీ ఎన్.డీ.యే కూటమి అగ్ర కులాలు రిజర్వేషన్లు పది శాతం అమలు చేస్తూ రాజ్యాంగ సవరణ చేసి ఆఘమేఘాల మీద అమలు చేస్తోంది. ఇటీవల లోక్సభ ఎన్నికల్లో ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో కులగణన చేస్తామని రిజర్వేషన్లకు ఉన్న పరిమితి 50% ఎత్తివేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే




కులగణనచేపడతామని స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం అమలు చేస్తామని కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించింది.
కానీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ కనుగుణంగా అధికార కాంగ్రెస్ పార్టీ అడుగులు వేయడం లేదు . పైగా ఓటర్ జాబితా ఆధారంగా బీసీ రిజర్వేషన్ల పెంపును ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కులగణన చేపట్టాలని, బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల బీసీ ప్రజా ప్రతినిధులతో,మాజీ ప్రజాప్రతినిధులతో,బీసీ మేధావులతో,బీసీ సంఘాల తో సదస్సు ను నిర్వహిస్తున్నాం . ఈ రౌండ్ టేబుల్ ఈనెల 30వ తేదీన మంగళవారం రోజు హైదరాబాదులోని తాజ్ క్రుష్ణ హోటల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉంటుంది . ఈ సదస్సు అన్ని రాజకీయ పార్టీల బీసీ కులాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎంపీలు హాజరు కావాలని మీడియా ద్వారా ఆహ్వానిస్తున్నాం. ధన్యవాదములతో..

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ న్యాయమూర్తి తరిగొప్పుల మహేందర్

## బిజినెస్

# పార్కం సర్వే షాక్.. ఈవీ కార్లు వద్దే వద్దు పెట్రోల్ డీజిల్ కార్లే బెస్ట్..

## త్వరలోనే మార్కెట్‌లోకి ఓలా ఈవీ బైక్.. నయా లుక్ అదిరిందిగా..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా ఇటీవల ఈవీ రంగంలో స్కూటర్లు హవా చూపుతున్నాయి. పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు సామాన్యులు ఈవీలను ఆశ్రయిస్తున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా పెరుగుతున్న కాలుష్యం నుంచి రక్షణకు ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను వాటిని అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతదేశంలోని ఈవీ ప్రియులను ఓలా స్కూటర్లు అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ తన మొదటి ఎలక్ట్రిక్ బైక్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఆ కంపెనీ సీఈఓ భవిష్ అగర్వాల్ ఇటీవల సోషల్ మీడియాలో ఒక చిత్రాన్ని షేర్ చేయడంతో ఆ ఫొటో వైరల్‌గా మారింది. అతి పెద్ద బ్యాటరీ ప్యాక్ వచ్చే ఓలా బైక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. గతేడాది ఆగస్టు 15న ఓలా ఎలక్ట్రిక్ నాలుగు ఫ్యూచరిస్టిక్ ఇ-మోటార్‌సైకిల్ కాన్సెప్ట్‌లను ఆవిష్కరించింది. ఈ డిజైన్‌లు అప్పట్లో ఈవీ ప్రియులను అమితంగా ఆకట్టుకున్నాయి. అయితే అప్పుడు డిస్‌ప్లే చేసిన డిజైన్‌లకు సంబంధం లేకుండా మరింత కొత్తగా ఈవీ బైక్‌ను ఓలా లాంచ్ చేస్తున్నట్లు ఆ చిత్రాలను చూస్తుంటే అర్థం అవుతుంది. ఓలా కంపెనీ ఇటీవల మూడు కొత్త ఈ-బైక్ డిజైన్‌లను పేటెంట్ చేసింది. ఇవి ప్రాక్టికాలిటీలో మరింత ఆకట్టుకుంటాయని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. భవిష్ అగర్వాల్ షేర్ చేసిన ఫొటో ప్రకారం ఈవీ బైక్ సాధారణంగా ఉండే వాటి కంటే పెద్ద బ్యాటరీ ప్యాక్‌తో వస్తుందని అర్థం అవుతుంది. ఫ్రంట్ స్ప్రాకెట్, చైన్ ఫైనల్ డ్రైవ్, ఫుట్‌పెగ్ వంటి అధునాత ఫీచర్లతో ఈ బైక్‌ను లాంచ్ చేయనున్నారు. ఓలాకు సంబంధించిన రాబోయే ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ అల్ట్రావయోలెట్ ఎఫ్ 77 మ్యాక్ 2, మేటర్ ఎరా వంటి మోడళ్లతో పోటీ పడనుంది.



ఆకాశాన్నంటే రీతిలో పెరిగిపోయిన పెట్రోల్, డీజిల్ ధరలతో పోలిస్తే పర్యావరణ హిత ఎలక్ట్రిక్ కార్ల వైపు కస్టమర్లు మొగ్గు చూపారు.. ప్రభుత్వ విధాన నిర్ణేతలు సైతం ఈవీ కార్లు, హైబ్రీడ్ టెక్నాలజీ కార్లు, వాహనాల వాడకాన్ని ప్రోత్సహించారు. కానీ 'పార్క్ ం' అనే సంస్థ 'ఎలక్ట్రిక్ వాహనాల'పై నిర్వహించిన అధ్యయనం షాక్ ఇస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ-ఎన్సీఆర్, ముంబై, బెంగళూరు నగరాల పరిధిలోని 500 మంది ఎలక్ట్రిక్ కార్ల యజమానులు.. ఈవీ కార్లంటేనే బెంబేలెత్తి పోతున్నారు. 51 శాతం మంది ఈవీ కార్ల ఓనర్లు తదుపరి తాము ఐసీఈ కార్లనే కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. ప్రస్తుతం ఈవీ కార్లలో టాటా నెక్సాన్.ఈవీ అత్యంత పాపులర్ చాయిస్‌గా ఉందని 61 శాతం మంది, 19 శాతం మంది టాటా పంచ్.ఈవీ సానుకూలంగా ఉందని చెబుతున్నారు. ఇక బీవైడీ ఈవీ కారు కూడా కస్టమర్లను ఆకర్షిస్తున్నా.. అధిక ధరలు, లిమిటెడ్ టెస్ట్ డ్రైవ్ లభ్యత వంటి అంశాలు సమస్యాత్మకంగా మారాయని సర్వేలో పాల్గొన్న వారు తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో సుమారు 91 వేల ఈవీ కార్లు అమ్ముడయ్యాయని ఆటోమొబైల్ డీలర్ల సంఘాల సమాఖ్య (ఫాడా) గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో 88 శాతం మంది ఈవీ కార్ల ఓనర్లలో తమ కార్ల చార్జింగ్ ప్రాథమిక ఆందోళనగా ఉందని చెబుతున్నారు. ఈవీ కార్ల ప్రయాణ దూరంపై కూడా ఆందోళన చెందుతున్నారని తేలింది. పలువురు ఈవీ కార్ల డ్రైవర్లు 50 కి.మీ దూరంలోని ఇంటర్ సిటీ ట్రిప్స్ కే మొగ్గు చూపుతున్నారని, దీనికి చార్జింగ్ వసతులు ప్రధాన కారణం అని 'పార్కం' సర్వేలో తేలింది. సంప్రదాయ పెట్రోల్, డీజిల్ కార్లతో పోలిస్తే ఈవీ కార్లలో ఏ మరమ్మతు వచ్చినా స్థానిక మెకానిక్ లు పరిష్కరించలేకపోతున్నారని, నిర్వహణ వ్యయం ప్రధాన అంశంగా మారిందని 73 శాతం మంది చెప్పారు. మరమ్మతు ఖర్చులు భరించలేని స్థాయిలో ఉండటంతోపాటు రీసేల్ వాల్యూ పడిపోవడం ఆందోళనకరంగా మారిందని 33 మంది సర్వేక్షకులు చెప్పారు. ఈవీ కార్ల రీసేల్ మార్కెట్ ఇంకా డెవలపింగ్ దశలోనే ఉందని, బ్యాటరీ క్వాలిటీ టెస్టింగ్ వసతుల కొరత ఇబ్బందికరంగా మారుతుందని అంటున్నారు. 30 శాతం మంది తమ ఈవీ కార్ల విలువ అంచనా వేయడం కూడా కష్టంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. సంప్రదాయ ఐసీఈ కార్ల విలువ అంచనా వేయడంతో పోలిస్తే ఈవీ కార్ల విలువ అంచనా

## హోమ్ లోన్ తీసుకునే వారికి గుడ్‌న్యూస్.. ఈ టిప్స్ పాటిస్తే అప్పు ముప్పు లేని ఇల్లు మీ సొంతం




గృహ రుణం తీసుకున్నాక ఏటా ఈఎంఐ వాటాను పెంచితే ఏళ్ల తరబడి అప్పుల బాధ లేకుండా ఓ పదేళ్లల్లోనే బయటపడవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. వాయితే మొత్తాన్ని ఏటా 10 శాతం పెంచితే పదేళ్లల్లోనే గృహ రుణం తీరిపోతుందని వివరిస్తున్నారు.హోమ్‌లోన్ తీసుకునే వ్యక్తి తన సంపాదనలో 50 శాతానికి మించి ఈఎంఐ భారం లేకుండా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ప్రతి నెలా క్రమం తప్పకుండా ఈఎంఐలను చెల్లిస్తే జరిమానా బారిన పడకుండా ఉంటారని వివరిస్తున్నారు. ఏటా నెలవారీ వాయిదాను ఐదు శాతం పెంచితే 13 ఏళ్లల్లో హోమ్‌లోన్ ఇబ్బంది నుంచి బయటపడవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా అసలుతో పాటు వడ్డీ బాధ నుంచి త్వరగా బయటపడవచ్చని సూచిస్తున్నారు.ప్రతి ఏడాది ఒక ఈఎంఐను అధికంగా చెల్లిస్తుంటే 25 ఏళ్ల వ్యవధితో ఉన్న రుణం కేవలం 20 ఏళ్లకే తీరుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ బ్యాంకులు వడ్డీ రేట్లు పెంచినా పెద్దగా ఇబ్బంది ఉండదని వివరిస్తున్నారుఏదైనా బ్యాంకులు వడ్డీ తక్కువకు అందిస్తుంటే ఆయా బ్యాంకులక రుణాన్ని బదిలీ చేస్తే త్వరితగతిన రుణం తీర్చే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. ముఖ్యంగా వడ్డీ రేటుతో పాటు ఇతర ఖర్చులను పరిశీలించి రుణ బదిలీ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంటున్నారు.

# ఉతికేసిన ఆటపట్టు, సమరకవిక్రమ.. తొలిసారి ఆసియా కప్ విజేతగా శ్రీలంక

## స్పోర్ట్స్

మహిళల ఆసియా కప్ ఫైనల్లో ఆతిథ్య శ్రీలంక జయభేరి మోగించింది. మెగా టోర్నీలో తొలిసారి విజేతగా అవతరించింది. అజేయంగా టైటిల్ పోరుకు వచ్చిన భారత జట్టు పై లంక 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 166 పరుగుల ఛేదనలో ఓపెనర్ చమరి ఆటపట్టు (61), హర్షిత సమరవిక్రమ(69 నాటౌట్)లు ఉతికేశారు. టీమిండియా చెత్త ఫీల్డింగ్ కూడా లంక బ్యాటర్లకు వరమైంది. కవిష దిల్హరి(30 నాటౌట్)తో కలిసి 73 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పిన సమరవిక్రమ జట్టును విజయ తీరాలకు చేర్చింది. 18.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన లంక ఆరో ప్రయత్నంలో ట్రోఫీని సగర్వంగా అందుకుంది.మహిళల ఆసియా కప్ చరిత్రలో కొత్త చాంపియన్ అవతరించింది. ఏడుసార్లు చాంపియన్ టీమిండియాకు చెక్ పెడుతూ శ్రీలంక టైటిల్‌ను ఎగరసుకుపోయింది. దంబుల్లా స్టేడియంలో భారీ లక్ష్యాన్ని లంక మరో 8 బంతులు ఉండగానే ఊదేసింది. తొలుత భారత జట్టు 166 పరుగులు చేసింది. భీకర ఫామ్‌లో ఉన్న ఓపెనర్ స్మృతి మంధాన(60) మరోసారి అర్ధ శతకంతో



మెరిసింది.మిడిలార్డర్‌లో జెమీమా రోడ్రిగ్స్(29) ధనాధన్ ఆడగా ఆఖర్లో రీచా ఘోష్(30) బౌండరీలతో విధ్వంసం సృష్టించింది. కవిష దిల్హరి వేసిన 19వ ఓవర్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్ బాది జట్టు స్కోర్ 150 దాటించింది. ఆఖరి ఓవర్లోనూ రీచా బౌండరీ కొట్టి ఔట్ కావడంతో టీమిండియా నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 166 రన్స్ కొట్టింది.

### ఆటపట్టు విధ్వంసం..

టీమిండియా నిర్దేశించిన భారీ ఛేదనలో శ్రీలంక బ్యాటర్లు ఉతికిపడేశారు. ఓపెనర్ విష్మీ గుణరత్నే(1) రనౌట్ అయ్యాక కెప్టెన్ చమరి ఆటపట్టు(61) విధ్వంసక ఇన్నింగ్స్ ఆడింది. ఈ టోర్నీలో తొలి సెంచరీ కొట్టిన ఆమె హర్షిత సమరవిక్రమతో కలిసి భారత బౌలర్లను ఉతికేసింది. దాంతో, ఈ జోడీని విడదీసేందుకు హర్మన్‌ప్రీత్ తీవ్రంగా ప్రయత్నించింది.అయితే.. అర్ధ శతకం తర్వాత దీప్తి శర్మ ఆమెను బౌల్డ్ చేసి బ్రేకిచ్చింది. కానీ, ఆ తర్వాత హర్షిత సమరవిక్రమ(69 నాటౌట్), దిల్హారా(30 నాటౌట్) లు పట్టుదలగా ఆడారు. వికెట్ల మధ్య వేగంగా పరుగెడుతూ డబుల్స్ తీస్తూ.. స్కోర్ బోర్డును ఉరికించారు. వీలుచిక్కినప్పుడు బౌండరీలతో జట్టును లక్ష్యానికి చేరువ చేశారు.

### ఆ క్యాచ్ పట్టి ఉంటే

అయితే.. 45 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద సమరవిక్రమ ఇచ్చిన సులవైన క్యాచ్‌ను భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేలపాలు చేసింది. ఒకవేళ ఆ క్యాచ్ పట్టి ఉంటే మ్యాచ్ భారత్ వైపు తిరిగేది. ఆ తర్వాత మరింత రెచ్చిపోయిన సమరవిక్రమ, దిల్హరలు బౌండరీలతో హోరెత్తించారు. పూజా వస్త్రాకర్ వేసిన 19వ ఓవర్ నాలుగో బంతిని దిల్హర స్టాండ్స్‌లోకి పంపింది. అంతే.. ఆసియా కప్ చరిత్రలో తొలి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న శ్రీలంక కల నిజమైంది.

## శ్రీలంక కొంపముంచిన వర్షం.. సిరీస్ భారత్ సొంతం!



ఈ మ్యాచ్‌కు పదే పదే వర్షం అంతరాయం కలిగించగా.. అంపైర్లు భారత్ లక్ష్యాన్ని 8 ఓవర్లలో 78 పరుగులకు కుదించారు. ఈ గెలుపుతో టీమిండియా మూడు టీ20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో కైవసం చేసుకుంది. ఈ సిరీస్ విజయంతో టీమిండియా నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బోణీ కొట్టారు.చెలరేగిన బౌలర్లు..

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 161 పరుగులు చేసింది. కుశాల్ పెరీరా(34 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. పాతుమ్ నిస్సంక(24 బంతుల్లో 5 ఫోర్లతో 32) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో రవి బిష్ణోయ్(3/26) మూడు వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్(2/24), అక్షర్ పటేల్(2/30), హార్దిక్ పాండ్యా(2/23) రెండేసి వికెట్లు తీసారు. అనంతరం భారత్ 6.3 ఓవర్లలోనే 3 వికెట్లకు 81 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. యశస్వి జైస్వాల్(15 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30), సూర్యకుమార్ యాదవ్(12 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26), హార్దిక్ పాండ్యా(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22) రాణించారు. శ్రీలంక బౌలర్లలో మహీష్ తీక్షణ, వానిందు హసరంగా, మహీష్ పతీరణ తలో వికెట్ తీసారు.

### వర్షం అంతరాయం..

162 పరుగుల లక్ష్యచేధనకు దిగిన భారత్ మూడు బంతులు ఆడి 6/0 పరుగులు చేయగానే వర్షం అంతరాయం కలిగించింది. దాంతో గంటన్నరపాటు ఆటకు అంతరాయం కలిగింది. వర్షం ఆగిపోవడంతో మ్యాచ్ తిరిగి ప్రారంభమవ్వగా.. అంపైర్లు భారత్ లక్ష్యాన్ని కుదించారు. డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్ లక్ష్యాన్ని 8 ఓవర్లలో 78 పరుగులుగా నిర్ణయించారు.

## షూటింగ్‌లో తొలి పతకం.. చరిత్ర సృష్టించిన మను భాకర్



పారిస్ ఒలింపిక్స్‌లో భారత షూటర్ మను బాకర్( Manu Bhaker ) చరిత్ర సృష్టించింది. విశ్వ వేదికపై తొలి పతకం అందించి యావత్ భారతావనిని సంబురాల్లో ముంచెత్తింది. ఆదివారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్లో బాకర్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం కొల్లగొట్టింది.దాంతో, షూటింగ్ విభాగంలో తొలి మెడల్ గెలుపొందిన మొదటి మహిళా షూటర్‌గా బాకర్ రికార్డు నెలకొల్పింది. ఒలింపిక్స్ ప్రారంభమైన మూడో రోజు ఎట్టకేలకు భారత్ విశ్వ క్రీడల్లో పతకాల ఖాతా తెరిచింది.క్వాలిఫయింగ్ రౌండ్స్‌లో 580-27x స్కోరుతో అదరగొట్టిన భాకర్ మూడో స్థానంలో నిలిచి పతకంపై ఆశలు రేపింది. అనుకున్నట్టుగానే కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షను నిజం చేసింది. ఫైనల్లోనూ చెక్కు చెదరని గురితో 221.7 పాయింట్లు సాధించింది. దాంతో, ఒలింపిక్స్‌లో తొలి మెడల్ గెలిచిన మహిళా షూటర్‌గా రికార్డుల్లోకి ఎక్కింది. బీజింగ్ ఒలింపిక్స్‌లో అభినవ్ బింద్రా( Abhinav Bindra ) స్వర్ణంతో మెరిసిన విసయం తెలిసిందే

